RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | ఆదివారం | 23.06.2024

సంపుటి 317 | సంచిక 1 | పేజీలు : 04 | వెల : రూ.5

నేడు ప్రధాని నరేంద్ర మోదీతో

## బంగ్లా ప్రధాని భేటీ



**న్యూ ఢిల్లీ ప్రభాత సూర్యుడు**

ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఊపు తెచ్చేందుకు ప్రధాని మోదీ, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా ఇవాళ చర్చలు జరపనున్నారు.

వివిధ రంగాలలో సహకారం కోసం ఇరుపక్షాల మధ్య అనేక ఒప్పందాలు ఖరారు కానున్నాయి. ఈ ఒప్పం దాలు రెండుదేశాల మధ్య అనేక రంగాల్లో సహకారా నికి దారి తీస్తాయి. ఇరుదేశాల ప్రధానమంత్రుల మధ్య చర్చలు ద్వైపాక్షిక సంబంధాలను కొత్త శిఖ రాలకు తీసుకెళ్లడంపై దృష్టి సారిస్తాయ ని సమాచారం.

# అమ్మకానికి శ్రావణపల్లి కోల్‌బ్లాక్

67 బ్లాక్‌ల వేలానికి శ్రీకారం

లాంఛనంగా ప్రారంభించిన

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిప్యూటీ సీఎం

భట్టి విక్రమార్క సమక్షంలోనే ప్రకటన

**వేలాన్ని ఆపాలని**

**ఎక్కడా ప్రస్తావించని భట్టి**

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

దేశవ్యాప్తంగా 67 కోల్‌బ్లాక్‌ల వేలానికి కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ శుక్రవారం శ్రీకారం చుట్టింది. తెలంగాణలోని శ్రావణపల్లి కోల్‌బ్లాక్‌ను సైతం అమ్మకానికి పెట్టింది. ఈ వేలాన్ని కేంద్ర బొగ్గుశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలోనే ఆయన తెలంగాణలోని శ్రావణపల్లి కోల్‌బ్లాక్‌ను వేలానికి పెట్టడం గమనార్హం. మాదాపూర్‌లోని వెస్టిన్ హోటల్లో రిమోట్‌ను నొక్కి వేలానికి సంబంధించిన వెబ్‌సైట్‌ను కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఇదే వేదికపై ఉన్న భట్టి విక్రమార్క బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని ఆపాలని ప్రస్తావించకపోవడం గమనార్హం. అంతేకాకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలంలో పాల్గొని బొగ్గుగనులు సాధించాల్సి ఉండెనని చెప్తూ తాము వేలానికి అనుకూలమన్నట్టుగానే వ్యాఖ్యానించారు. 'గత ప్రభుత్వం అనాలోచితంగా సింగరేణి సంస్థను వేలంపాటలో పాల్గొనకుండా చేసింది. దీని ఫలితంగా సత్తుపల్లి బ్లాక్3, కోయగూడెం బ్లాక్3లను ఇతర కంపెనీలు పొందాయి' అంటూ తాము వేలానికి అనుకూలమని తమ వైఖరిని భట్టి బయటపెట్టుకున్నారు. కనీసం బొగ్గు గనుల వేలాన్ని ఉప ముఖ్యమంత్రి హోదాలో వ్యతిరేకించకపోవడం గమనార్హం. కార్యక్రమంలో బొగ్గుశాఖ సహాయ మంత్రి సతీశ్‌చంద్ర దూబే, ఆ శాఖ కార్యదర్శి అమృత్‌లాల్ మీనా, అడిషనల్ సెక్రటరీ నాగరాజు, ముఖేశ్‌మోదీ, సింగరేణి సంస్థ సీఎండీ బలరాం తదితరులు పాల్గొన్నారు. అయితే వేలాన్ని శుక్రవారం ప్రారంభించినా, టెండర్లు ముగిసి, వేలం పూర్తయ్యేందుకు 3 నెలలు పడుతుందని బొగ్గుమంత్రిత్వశాఖ అధికారులు తెలిపారు.




### వేలంతో రాష్ట్రాలకే ఆదాయం: కిషన్‌రెడ్డి

**బొగ్గు గనుల వేలంతో రాష్ట్ర ప్రభుత్వాలకే లబ్ధిచేకూరుతుందని బొగ్గుశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. బొగ్గుబ్లాక్ వేలాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడు తూ.. వేలం వల్ల రాష్ట్రాలకే ఆదాయం సమకూరుతుందని చెప్పారు. ఆదాయం కోసమే తాము బొగ్గు గనుల వేలం వేయడం లేదని, దేశంలో బొగ్గు దిగుమతిని తగ్గించడం, స్వ యం సమృద్ధిని సాధించేందుకే వేలానికి శ్రీకా రం చుట్టామని పేర్కొన్నారు. సుప్రీం మార్గదర్శకాలను అనుసరించే బొగ్గు బ్లాక్‌లను వేలం వేస్తున్నామని, 2020 నుంచి ఇప్పటివరకు 107 కోల్‌బ్లాక్‌లను అత్యంత పారదర్శకంగా వేలం వేశామని తెలిపారు.**

**గత ప్రభుత్వం వేలంలో పాల్గొనాల్సి ఉండే: భట్టి విక్రమార్క**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం బొగ్గు గనుల వేలంలో పాల్గొని గనులను సాధించాల్సి ఉండెనని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. వేలంలో పాల్గొనకపోవడంతో నాలుగు గనులను సింగరేణి కోల్పోయిందని చెప్పారు. ఎంఎండీఆర్ యాక్ట్ సెక్షన్ 17(ఏ)1 ప్రకారం రిజర్వేషన్ విధానంలో కేంద్రం కొత్త బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రయోజనాలను కిషన్‌రెడ్డి కాపాడాలని, ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ తీసుకుంటే తాము అఖిలపక్షంతో సహా వచ్చి బొగ్గు బ్లాకులు కేటాయించాలని కోరతామని చెప్పారు. రాష్ట్రంలో గోదావరి, ప్రాణహిత లోయ ప్రాంతంలో మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని, వాటిని సింగరేణి సంస్థకే అప్పగించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున భట్టి విక్రమార్క కేంద్రమంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు.

## వైకాపా కార్యాలయాన్ని కూల్చేయడంపై జగన్ ట్వీట్

తాడేపల్లిలో వైకాపా కార్యాలయాన్ని కూల్చేయడంపై వైఎస్ జగన్ స్పందించారు. రాజకీయ కక్షసాధింపు చర్యలకు చంద్రబాబు దిగారు. తన దమనకాండను మరోస్థాయికి తీసుకెళ్లారు. నియంతలా దాదాపు పూర్తికావొచ్చిన వైకాపా కార్యాలయాన్ని కూల్చేయించారు. హైకోర్టు ఆదేశాలనూ బేఖాతరు చేశారు. రాష్ట్రంలో చట్టం, న్యాయం కనుమరుగైపోయాయి. దేశంలోని ప్రజాస్వామ్యవాదులంతా బాబు దుశ్చర్యలను ఖండిరచాలి. ఈ బెదిరింపులకు తలొగ్గేది లేదు' అని ట్వీట్ చేశారు.



తాడేపల్లి - ప్రభాత సూర్యుడు

# అమల్లోకి వచ్చిన పేపర్ లీకేజ్ యాక్ట్

మిగతా 2లో

**పేపర్ లీకులతో సతమతవుతున్న కేంద్రం ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ మొదలుపెట్టింది. పేపరు లీకేజీలకు కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకుగాను యుద్ధప్రాతిపదికన 'ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్ ఫెయిర్ మీన్స్) యాక్ట్`2024ను అమల్లోకి తీసుకొచ్చింది. ఇది జూన్ 21 నుంచి అమల్లోకి వచ్చినట్లు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందుకు సంబంధించి న్యాయశాఖ నిబంధనలు రూపొందిస్తోందని, త్వరలో నోటిపై చేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ జూన్ 20న ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన ఆ వ్యాఖ్యలు చేసిన 24 గంటల్లోపే కేంద్ర సిబ్బంది, వ్యవహారాలశాఖ ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం ఎవరైనా చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా, పరీక్ష రాసే వారికి అనుచితంగా సాయం చేసినా, కంప్యూటర్ నెట్‌వర్క్‌ను ట్యాంపరింగ్ చేసినా, నకిలీ పరీక్షలు నిర్వహించినా, నకిలీ ప్రవేశపరీక్ష కార్డులు జారీ చేసినా నేరంగా పరిగణిస్తారు. పేపరు లీక్ చేసేవాళ్లకు 5 నుంచి 10 సంవత్సరాల వరకు జైలుశిక్షతోపాటు రూ.కోటి వరకు జరిమానా విధించే వెసుబాటు ఉంది.**

## పేపర్ లీకులతో సతమతవుతున్న కేంద్రం


యుద్ధప్రాతిపదికన 'ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ యాక్ట్`2024


పేపరు లీక్ చేసేవాళ్లకు 5 నుంచి 10 సంవత్సరాల వరకు

**జైలుశిక్షతోపాటు రూ.కోటి వరకు జరిమానా**

**న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు**

ఇందులో భాగస్వాములు వ్యవస్థీకృత నేరానికి పాల్పడినట్లు రుజువైతే.. వారి ఆస్తులనూ జప్తు చేస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునూ వారినుంచే వసూలు చేస్తారు. ఈ కొత్త చట్టం ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు తెరిచినా గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.కోటి వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, ఐబీపీఎస్, ఎన్‌డీఏ తదితర పోటీ పరీక్షలతో పాటు నీట్, జేఈఈ, సీయూఈటీ వంటి ఎంట్రన్స్ టెస్టులకు సైతం చట్టం వర్తించనుంది. పేపర్ లీక్ కేసుల్లో దోషులుగా తేలే





మిగతా 2లో

తెరపైకి మరో 13 మంది

# ఎమ్మెల్యేలు



రేవంత్ కు అత్యంత సన్నిహితుడితో టచ్

గ్రీన్ సిగ్నల్ కోసం వెయిట్ చేస్తున్న ఎమ్మెల్యేలు

వెంటనే చేరేందుకు రెడీ

## కోల్ వార్ కాంగ్రెస్ VS బీజేపీ

సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా

**వేలం వేసిన అంశంపై ముదురుతున్న రాజకీయం**

**గనులు త్వరలో అయిపోతే సంస్థ మనుగడ ఉండదని రాజకీయ పార్టీల ఆందోళన**

మిగతా 2లో

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# కోల్ వార్ కాంగ్రెస్ VS బీజేపీ



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా వేలం వేసిన అంశంపై రాజకీయం ముదురుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. సింగరేణికి ఉన్న గనులు త్వరలో అయిపోతాయని ఆ తర్వాత గనులు లేకపోతే సంస్థ మనుగడ ఉండదని రాజకీయ పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. అయితే కేంద్రం మాత్రం సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు గనుల్ని కూడా వేలం వేస్తోంది. ఈ వేలం ప్రక్రియను హైదరాబాద్ లో నిర్వహించారు. బొగ్గు రంగంలో పారదర్శకత, పోటీతత్వం, స్థిరత్వాన్ని పెంపొందించడానికి సిద్ధంగా ఉన్నట్లు కేంద్రం తెలిపింది. ఈ కార్యక్రమానికి హాజరైన భట్టి విక్రమార్క సింగరేణి బొగ్గు గనుల అంశాన్ని ప్రస్తావించారు. బొగ్గు గనుల వేలం కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణికి కొత్త గనులు కేటాయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరారు. గత ప్రభుత్వ పాలనలో కొయ్యగూడెం, సత్తుపల్లిలోని 6 కోల్ బ్లాకులను సింగరేణికి కేటాయిస్తే అనువుగా ఉంటుందని అన్నారు. ఈ విషయమై కిషన్ రెడ్డి ప్రధాని మోదీని ఒప్పించాలని భట్టి కోరారు. అవసరమైతే ప్రధానితో మాట్లాడేందుకు తాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇక బొగ్గు గనుల వేలంలో సింగరేణికి రిజర్వేషన్ కల్పించాలని భట్టి కోరారు. ఈ అంశంపై కిషన్ రెడ్డికి భట్టి వినతి పత్రం కూడా సమర్పించారు.బొగ్గు గనుల వేలంతో రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా లబ్ధి చేకూరుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌లో సింగరేణి లాభం పొందేలా ఉత్పత్తిని ప్రారంభిస్తామన్నారు. త్వరలో ఒడిశా, తెలంగాణ ప్రభుత్వాలతో మాట్లాడుతామని చెప్పారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కోరిన అంశాలపై చర్చిస్తామన్నారు. సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. సింగరేణిని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకొని వేలం చేపట్టినట్లు తెలిపారు. ఆదాయం కోసమే బొగ్గు గనులను వేలం వేయడం లేదని వివరణ ఇచ్చారు. సింగరేణి ఏరియా పరిధిలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును వేలం వేస్తున్నారు. శ్రావణపల్లి బ్లాకులో 11.99 కోట్ల టన్నుల బొగ్గు నిక్షేపాలున్నట్టు గతంలో సింగరేణి నిర్వహించిన భూగర్భ సర్వేలో తేలింది. సింగరేణి ఏరియాలో ఉన్న ఈ బొగ్గు బ్లాకును వేలం వేయకుండా, నేరుగా సింగరేణికే కేటాయించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం డిమాండ్ చేసినా.. కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కేంద్రం ఇంతకుముందు పలు దఫాలుగా సింగరేణి ఏరియాలోని కల్యాణఖని, శ్రావణపల్లి, కోయగూడెం, సత్తుపల్లి బొగ్గుబ్లాకులకు వేలం నిర్వహించింది. మొత్తం దక్షిణ భారతదేశానికే సింగరేణి బొగ్గు సరఫరా అవుతున్నది. థర్మల్ ప్లాంట్లతో కరెంటు ఉత్పత్తి అవుతున్నది. కల్యాణఖని, సత్తుపల్లి, కొయ్యలగూడెం, శ్రావణ్‌పల్లి బ్లాకుల్లో బొగ్గు వెలికితీత సర్వేకు సింగరేణి రూ.70 కోట్లు ఖర్చు చేసింది. బొగ్గు రవాణా కోసం రూ.750 కోట్లతో సత్తుపల్లి `కొయ్యలగూడెం రైల్వే లైన్ వేయించింది. మొత్తం 45 మైన్‌ల ద్వారా ఏటా 80 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్నది. ఇకపై అదనంగా మరో 11 మిలియన్ టన్నుల ఉత్పత్తి పెంచేలా ప్రణాళికలు ఉన్నాయి. థర్మల్ ప్లాంట్‌నూ సింగరేణి రన్ చేస్తున్నది. ప్రైవేటు సంస్థలకు వేలం రూపంలో కట్టబెట్టే బదులు సింగరేణికే ఇవ్వండితెలంగాణకు సింగరేణి జీవనాడి. రాష్ట్రం ఏర్పడే నాటికి విద్యుత్ డిమాండ్ 5,661 మెగావాట్లు మాత్రమే. ఏడేండ్ల తర్వాత (2021 మార్చి) అది 13,688 మెగావాట్లకు పెరిగింది. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం థర్మల్ ప్లాంట్లకు బొగ్గు సప్లై తప్పనిసరి. సింగరేణిలోని బొగ్గు నిక్షేపాలను, వెలికితీతను దృష్టిలో పెట్టుకునే రాష్ట్ర ప్రభుత్వం అనేక పాలసీలు తీసుకున్నది. మైనింగ్ లైసెన్సులూ ఇచ్చింది. ఇది కేంద్రానికి సైతం తెలుసు. కేంద్ర బొగ్గు మంత్రిత్వశాఖ సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బ్లాకుల్ని వేలం వేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి 'సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే ప్రతిపాదన లేదు. హైదరాబాద్‌లో కూర్చున్న కొందరు (బీఆర్ఎస్ నేతలను ఉద్దేశిస్తూ..) అసత్య ప్రచారం చేస్తున్నారు. కార్మికులు వారి మాటలు నమ్మొద్దు. సింగరేణిలో తెలంగాణ వాటా 51% ఉన్నది. కేంద్రానికి ఉన్నది 49 శాతమే. సింగరేణిని కేంద్రం కంట్రోల్ చేయడం సాధ్యం కాదు. ఇంతకాలం అబద్ధాలు చెప్పిన ఆ పార్టీ నేతలు ఇప్పుడు నేను ఇస్తున్న క్లారిటీతో ఈ రాత్రికి నిద్రపోరు. తెలంగాణను మరింత అభివృద్ధి చేయాలని కేంద్రం కోరుకుంటున్నది.''సింగరేణిలో తెలంగాణ వాటా 51%. కేంద్రానికి 49%. నిర్ణయాధికారమంతా రాష్ట్రానిదే. మేనేజింగ్ డైరెక్టర్‌ను నియమించేది తెలంగాణే. సింగరేణిపై కేంద్రానికి ఎలాంటి అధికారమూ లేదు. ప్రైవేటీకరించాలంటే తెలంగాణ అంగీకారం తప్పనిసరి. ప్రైవేటైజ్ చేయాలనే ఉద్దేశం కేంద్రానికి లేదు. ఆ అంశమే ఉత్పన్నం కాదు. వేలం ద్వారానే గనులను వేలం వేయాలని, నామినేటెడ్ పద్ధతిలో వద్దని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. ఇప్పటిదాకా తొమ్మిది రౌండ్లలో 300 గనులను వేలం వేశాం. దీని ద్వారా ఒడిశా ప్రభుత్వానికి రూ.36 వేల కోట్లు రెవెన్యూ సమకూరుతున్నది. బొగ్గు గనుల్ని, బ్లాకుల్ని వేలం వేస్తే రాష్ట్రాలకే ఆదాయం పెరుగుతుంది. జూన్ 19న ఢిల్లీలోని బొగ్గు మంత్రిత్వశాఖ కార్యాలయంలో మంత్రి కిషన్‌రెడ్డి. అప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కారు ఆ వేలాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. వేలంలో పాల్గొనలేదు. పాల్గొనకుండా అడ్డుకోవడం ద్వారా సింగరేణి సంస్థకు అపార నష్టం కలిగించిందని అప్పటి ప్రభుత్వంపై బీజేపీ విమర్శలు చేస్తోంది.మొత్తంగా సింగరేణి బొగ్గు గనుల రాజకీయం.. తెలంగాణలో ముందు ముందు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# క్రేజ్ రీల్స్ చేస్తే ఊరుకునేది లేదు



**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** క్రేజ్ కోసం, ఓవర్ నైట్ స్టార్ అయిపోవాలని కొందరు యువత పిచ్చి పనులు చేస్తున్నారు. ఆ పిచ్చి ఎలా ఉంటుందంటే, రీల్స్ చేయడానికి ప్రయత్నించి చెరువులో పడి చనిపోతున్నారు కొందరు. కాలువల్లో పడి కొట్టుకుపోతున్నారు మరికొందరు. కొందరైతే అవతలి వ్యక్తుల ప్రాణాల మీదకి తేవడంతో పాటు కొన్నిసార్లు తమ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు. కొందరైతే ఫేక్ వీడియోలు క్రియేట్ చేసి కేసుల్లో ఇరుక్కుంటున్నారు. తాజాగా ఓ యువకుడు నడుస్తున్న బస్సు ముందు అకస్మాత్తుగా పడుకున్నాడు. బస్సు వెళ్లిపోయాక ఎంచక్కా లేచి పక్కకు వెళ్లిపోయారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ రోడ్డు మీద రీల్‌ను చిత్రీకరించే ప్రయత్నంలో ఓ యువకుడు నడుస్తున్న బస్సు ముందు అకస్మాత్తుగా పడుకున్నాడు. అలాంటి ప్రమాదకరమైన స్టంట్ చేస్తూ తన ప్రాణాలను పణంగా పెట్టే ప్రయత్నం చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రీల్స్ పిచ్చిలో యువకుడు ప్రమాదకరమైన స్టంట్ చేసిన వీడియోపై నెటిజన్స్ ఘాటుగా స్పందిస్తున్నారు. కొందరు వాడు పైకి పోయింటే బాగుండేదని చెబుతుంటే, అతన్ని వెంటనే ''అరెస్ట్'' చేయాలని కొందరు నెటిజన్లు పోలీసులను కోరుతున్నారు.

**చట్ట ప్రకారం చర్యలు**

రీల్స్ కోసం యువకుడు రోడ్డు మీద ప్రయత్నించగా, అంతలోనే సిటీ ఆర్టీసీ బస్సు అతడి పైనుంచి వెళ్లిన వీడియోపై టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న ఈ వీడియో ఫేక్ అని స్పష్టం చేశారు. అది పూర్తిగా ఎడిట్ చేసిన వీడియో అని.. పాపులర్ అయ్యేందుకు కొందరు ఇలా వీడియోలను ఎడిట్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. ఇలాంటి వెకిలిచేష్టలతో ఆర్టీసీ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. ఎవరైనా సోషల్ మీడియాలో లైక్ లు, కామెంట్ల కోసం చేసే ఇలాంటి అనాలోచిత స్టంట్స్ ను ఇతరులు అనుకరించే ప్రమాదం పొంచి ఉందన్నారు. సరదా కోసం చేసే ఎడిటెడ్ వీడియోలు ఇతరుల ప్రాణాల మీదకు తెస్తాయన్నారు. ుఉూఖీుఅ యాజమాన్యం ఈ వీడియో ఘటనను చాలా సీరియస్‌గా తీసుకుంటోంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సజ్జనార్ స్పష్టం చేశారు.

# కేసీఆర్ మీకేం తక్కువ చేశారు?

- అధికారం లేకుంటే బతకలేరా?
- పోచారం పార్టీ మార్పుపై వేముల ప్రశాంత్




**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు :** పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరడాన్ని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. అధికారం, పదవులు లేకుంటే బతకలేమా? ఈ వయస్సులో పార్టీ మారడం మీకు భావ్యమా? అని ఓ ప్రకటనలో ప్రశ్నించారు. 'కేసీఆర్ మీకు ఏం తక్కువ చేశారు?. మిమ్మల్ని ఎప్పుడూ లక్ష్మీ పుత్రుడని సంబోధిస్తూ అధిక ప్రాధాన్యత ఇచ్చారు. పెద్దలు శ్రీనివాసరెడ్డి అంటూ ముందు వరుసలో ఆయన పక్కనే కూర్చోబెట్టుకున్నారు. మిమ్మల్ని మాకు ఆదర్శంగా చూపిస్తూ మీ గురించి గొప్పగా చెప్పేవారు. వ్యవసాయ మంత్రిగా, శాసనసభాపతిగా మీకు సమున్నత స్థానం కల్పించారు.సీఎం డెవలప్‌మెంట్ నిధుల నుంచి అత్యధికంగా తీసుకున్నది మీరే. నేను హౌసింగ్ మినిస్టర్‌గా ఉన్నా, నా కంటే ఎక్కువ మీరు అడిగినన్ని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు బాన్సువాడకు ఇచ్చారు. ఇదంతా కేవలం కేసీఆర్ మీకు ఇచ్చిన ప్రాధాన్యత వల్లే కదా?. మీరు అత్యంత ఇష్టదైవంగా భావించే తెలంగాణ తిరుమల గుడికి కూడా అడిగినన్ని నిధులిచ్చారు. ప్రాణం పోయే వరకు కేసీఆర్ వెంటే ఉంటానన్న మీరు, ఇప్పుడు ఆ తెలంగాణ తిరుమల శ్రీనివాసుడికి ఏం సమాధానం చెప్తారు' అని ప్రశ్నలవర్షం కురిపించారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కలిసేందుకే వెళ్లిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తోపాటు బీఆర్ఎస్ నేతలను ఎలా అరెస్టు చేస్తారని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రశ్నించారు.

# వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం కూల్చివేత

**అమరావతి ప్రభాత సూర్యుడు** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమరా వతి రాజధానిలో తాడేపల్లి లో నిర్మాణంలో ఉన్న వైఎస్ ఆర్‌సిపి కేంద్ర కార్యాలయా న్ని సిఆర్‌డిఎ అధికారులు కూల్చివేశారు. శనివారం ఉదయం 5.30 గంటల నుంచి భారీ పోలీస్ బందోబస్తు మధ్య బుల్డో జర్లు, పొక్లెయినర్లతో కూల్చి వేత పనులను అధికారులు మొదలుపెట్టారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు తాడేపల్లిలోని 2 ఎకరాల్లో పార్టీ కార్యాల యం నిర్మాణం చేపట్టింది. ఆ నిర్మాణం అక్రమమంటూ గతంలో సిఆర్‌డిఎ అభ్యం తరం వ్యక్తం చేయగా వైఎస్‌ఆర్‌సిపి హైకోర్టును ఆశ్రయించింది.



# అమల్లోకి వచ్చిన పేపర్ లీకేజ్ యాక్ట్






भारत का राजपत्र
The Gazette of India

अधिसूचना
नई दिल्ली, 21 जून, 2024

[फा. सं. 39020/12/2023-पीपी(डी.1)]
मनोज कुमार द्विवेदी, अपर सचिव

MINISTRY OF PERSONNEL, PUBLIC GRIEVANCES AND PENSIONS
(Department of Personnel and Training)
NOTIFICATION
New Delhi, the 21st June, 2024

S.O. 2422(E).—In exercise of the powers conferred by sub-section (2) of section 1 of the Public Examinations (Prevention of Unfair Means) Act, 2024 (1 of 2024), the Central Government hereby appoints the 21st day of June, 2024 as the date on which the provisions of the said Act shall come into force.

మొదటిపేజీతరువాయి..

వారికి కనీసం మూడు నుంచి ఐదేళ్ల జైలు శిక్ష పడుతుంది. అయితే పేపర్ లీక్ వ్యవహారాల్లో వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిన వారికి ఐదు నుంచి పదేళ్ల జైలుశిక్ష విధించాలని బిల్లులో పెట్టారు. విద్యార్థులు, ఉద్యోగార్థుల భవిష్యత్‌తో ఆడుకోవడమే కాబట్టి.. ఇలాంటి నేరాలు చేసే వారికి భవిష్యత్ లేకుండా చేసేలా శిక్షలు ఉంటాయి. పరీక్షల నిర్వహణ బాధ్యతలను చేపట్టే సర్వీస్ ప్రొవైడర్ సంస్థలు పేపర్ లీక్ చేసినట్లు తేలితే వాటికి రూ.కోటి వరకు జరిమానా విధిస్తారు. పరీక్ష నిర్వహణకు అయిన ఖర్చునంతా సంస్థ నుంచి రికవర్ చేయాలనే ప్రతిపాదనను కూడా ఈ బిల్లులో పొందుపరిచారు. ఇలాంటి సంస్థపై పరీక్షలు నిర్వహించకుండా నాలుగేళ్ల పాటు బ్యాన్‌ను కూడా విధిస్తారు. పేపర్ లీక్ కేసుల విచారణను డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లేదా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ స్థాయి కంటే తక్కువ లేని అధికారి నిర్వహించాల్సి ఉంటుంది. దర్యాప్తును ఏదైనా కేంద్ర ఏజెన్సీకి అప్పగించే అధికారం కూడా కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. ఈ బిల్లులో పేపర్ లీక్‌తో ముడిపడిన 20 రకాల నేరాలు, అక్రమాలకు పాల్పడే వారికి విధించాల్సిన శిక్షల గురించి ప్రస్తావించారు. మాస్ కాపీయింగ్, జవాబు పత్రాలను తారుమారు చేయడం, ఓఎంఆర్ షీట్లను ట్యాంపరింగ్ చేయడం వంటివన్నీ ఈ నేరాల జాబితాలో ఉన్నాయి.




# వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్

## బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ 24వ వార్షికోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు** బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌డ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ 24వ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆలోచనతో ఏర్పడ్డ ఈ ఆసుపత్రి 24ఏళ్లుగా కోట్లాది మందికి సేవలందించడం సంతోషం. పేదలకు సేవలందించే ఉద్దేశంతో ఆనాడు ఎన్టీఆర్ ఈ ఆసుపత్రి నిర్మాణానికి పూనుకున్నారు. ఎన్టీఆర్ ఆలోచన విధానాలను కొనసాగించాలని చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని పూర్తి చేసి పేదలకు సేవలు అందించేలా చేశారు. పేదలకు వైద్య సేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆలోచనలు అమలవుతున్న తీరు చూసి ఆయన మనల్ని స్వర్గం నుంచి ఆశీర్వదిస్తారు. ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా మా ప్రభుత్వం అండగా ఉంటుంది. అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబు నాయుడుతో పోటీపడి పని చేసే అవకాశం నాకు వచ్చింది. అభివృద్ధి, సంక్షేమంలో ప్రపంచానికి తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలవాలి. తెలంగాణలో హెల్త్ టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలని మా ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇందులో బసవతారకం ఆసుపత్రికి చోటు ఖచ్చితంగా ఉంటుంది. వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ప్రపంచ దేశాల నుంచి ఎవరైనా హైదరాబాద్ కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందుతాయనేలా తీర్చిదిద్దుతాం. రాజకీయం, సంక్షేమం ఎన్టీఆర్ వారసత్వంగా ఇచ్చారు. ఎన్టీఆర్ మూడో తరం కూడా దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నాని అన్నారు.

# తెరపైకి మరో 13 మంది ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :**



బీఆర్ఎస్ పార్టీకి చెందిన 13 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీగా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. సీఎం రేవంత్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే ఓ లీడర్, ఆ ఎమ్మెల్యేలతో రెగ్యులర్‌గా టచ్‌లో ఉంటున్నట్టు తెలుస్తున్నది. కబురు పంపిన వెంటనే పార్టీలో చేరేందుకు సదరు ఎమ్మెల్యేలను మానసికంగా సిద్ధం చేసినట్టు సమాచారం. అయితే ఒకరు..ఇద్దరు ఎమ్మెల్యేల చేరికలు కాకుండా ఏకంగా బీఆర్ఎస్ఎల్పీ విలీనం కోసం కావాల్సిన ఎమ్మెల్యేల సంఖ్య కోసం కాంగ్రెస్ ఫోకస్ పెట్టినట్లు తెలిసింది. అందుకే పార్టీ మారేందుకు రెడీగా ఉన్న ఆ 13 మంది ఎమ్మెల్యేలను వెయిటింగ్‌లో పెట్టినట్టు ప్రచారం ఉంది. కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్న 13 మంది ఎమ్మెల్యేల్లో ఎక్కువ మంది గ్రేటర్ హైదరాబాద్ పరిధి నుంచే ఉన్నట్లు తెలిసింది. ఆ లిస్టులో ఉన్న ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీలో ఉన్నప్పుడు రేవంత్‌తో కలిసి పనిచేసిన అనుభవం ఉంది. దీనితో సదరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు సుముఖంగా ఉన్నట్టు ప్రచారం ఉంది. దీనికి తోడు ప్రస్తుత పరిస్థితుల్లో బీఆర్ఎస్ పార్టీలో కొనసాగడం వల్ల రాజకీయంగా నష్టమని నిర్ణయానికి వచ్చి, పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పార్టీ మారితే వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు, నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతాయనే ఆశతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు రెడీ అయినట్టు సమాచారం. అసెంబ్లీలో బీఆర్ఎస్ లెజిస్లేటివ్ పార్టీ సీఎల్పీలో విలీనం కావాలంటే ఆ పార్టీకి ఉన్న 38 మంది ఎమ్మెల్యేల్లో 25 మంది పార్టీ మారాలి. అప్పుడేపార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించదు. ఇప్పటివరకు ముగ్గురు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మధ్య గద్వాల ఎమ్మెల్యే బండ కృష్ణమోహన్‌రెడ్డి పార్టీ మారేందుకు రెడీగా ఉన్నట్లు ప్రచారం జరిగింది. దీంతో ఎమ్మెల్యేల సంఖ్య 4 కు చేరింది. అయితే పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్న 13 మంది ఎమ్మెల్యేలతో కలుపుకుంటే మొత్తం ఎమ్మెల్యేల సంఖ్య 17 కు చేరిందని సీఎంకు క్లోజ్‌గా ఉండే ఓ కాంగ్రెస్ లీడర్ వివరించారు. ''విలీనం కోసం మరో 8 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఆ ఎమ్మెల్యేలతో మేం మాట్లాడుతున్నాం. నాలుగైదు రోజుల్లో మిగతా 8 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకుంటారు''అని సదరు లీడర్ అభిప్రాయపడ్డారు. అప్పటివరకు పార్టీ మారేందుకు రెడీగా ఉన్న 13 మంది గులాబీ ఎమ్మెల్యేలతో టచ్‌లో ఉండేందుకు ప్రత్యేకంగా ఒకరికి టాస్క్ అప్పగించినట్టు తెలిసింది.జూలై రెండో వారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను నిర్వహించే ఛాన్స్ ఉంది. ఈ లోపే అన్నీ అనుకున్నట్టుగా జరిగితే బీఆర్ఎస్ఎల్పీని కాంగ్రెస్ శాసనభాపక్షంలో విలీనం ప్రక్రియ పూర్తి చేయాలని సీఎం రేవంత్ టార్గెట్ పెట్టుకున్నట్టు తెలిసింది. కాస్త ఆసల్యమైతే సమావేశాల సమయంలోనైన విలీనం చేయాలని డెడ్‌లైన్ పెట్టుకున్నట్టు సమాచారం. అయితే ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రి పదవి ఇస్తేనే పార్టీ మారుతామని షరతులు పెట్టినట్లు తెలిసింది. దీంతో సదరు ఎమ్మెల్యేల డిమాండ్లను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారని, అక్కడి నుంచి వచ్చే ఆన్సర్ కోసం ఎదురుచూస్తున్నట్టు ప్రచారం ఉంది.

**సిద్ధంగా ఉన్న నాలుగో ఎమ్మెల్యే**

తెలంగాణలో ఆపరేషన్ ఆకర్ష్ జోరుగా కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు కారులో ఉక్కపోత తట్టుకోలేక హస్తం గూటికి చేరుకుంటున్నారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో మొదలైన ఈ పర్వం తాజాగా మాజీ స్పీకర్ బాన్స్‌వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో మరోసారి ఈ అంశం తెరమీదకు వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ బీ ఫామ్‌పై గెలిచిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర ఈ ఉదయం చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. 20 మంది ఎమ్మెల్యేలు కారు దిగి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. దీంతో ఎవరెవరు హస్తం గూటికి చేరుకుంటారనే చర్చ మొదలైంది.ఇదిలా ఉండగా ఈ ఉదయం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిని కలవడం చర్చకు దారితీసింది. కాంగ్రెస్ పార్టీ అన్ని వైపుల నుంచి ఆపరేషన్ ఆకర్ష్ ప్రారంభించిందనే వాదనలు వినిపిస్తున్నాయి. త్వరలో లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతారనే చర్చ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.బీఆర్ఎస్ పార్టీ మాత్రం ఈ వాదనలను కొట్టిపారేసింది. జానారెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడానికి లక్ష్మారెడ్డి వెళ్లారని పార్టీ శ్రేణులు తెలిపాయి. పోచారం వంటి సీనియర్ నేతలే కారు దిగిపోతుండటంతో ఉప్పల్ ఎమ్మెల్యే కాంగ్రెస్ గూటికి చేరడంలో ఆశ్చర్యం లేదని మరికొందరి వాదన. ఎలా ఉన్నా బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేసి కారును షెడ్డుకు తరలించాలనే కాంగ్రెస్ పార్టీ కంకణం కట్టుకున్నట్లు తెలుస్తోంది. అందుకు సంబంధించి వారు వేస్తోన్న అడుగులు ఈ వాదనలకు బలం చేకూర్చుతుంది. కేసీఆర్, కేటీఆర్ అహంకారమే ఆ పార్టీకి శాపంగా మారిందని మరికొందరి వాదన. ఉప్పల్ ఎమ్మెల్యే బాటలోనే గద్వాల ఎమ్మెల్యే బండ కృష్ణమోహన్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌లు నడుస్తున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది. ఇదే జరిగితే చివరికి కేటీఆర్, కేసీఆర్ మాత్రమే ఆ పార్టీలో ఉంటారనే వాదన కూడా వినిపిస్తోంది.


RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com


# చంద్రబాబుతో పోటీ పడే అవకాశం వచ్చింది

◇ అభివృద్ధిలో చంద్రబాబుతో పోటీ పడతా
◇ సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌డ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ 24వ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్, ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబులను గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ ఆలోచనతో ఏర్పడ్డ ఈ ఆసుపత్రి 24ఏళ్లుగా కోట్లాది మందికి సేవలందించడం సంతోషంగా ఉందన్నారు. పేదలకు సేవలందించే ఉద్దేశంతో ఆనాడు ఎన్టీఆర్ ఈ ఆసుపత్రి నిర్మాణానికి పూనుకున్నారని తెలిపారు. ఎన్టీఆర్ ఆలోచన విధానాలను కొనసాగించాలని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని పూర్తి చేసి పేదలకు సేవలు అందించేలా చేశారన్నారు. పేదలకు వైద్య సేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆలోచనలు అమలవుతున్న తీరు చూసి ఆయన మనల్ని స్వర్గం నుంచి ఆశీర్వదిస్తారని చెప్పారు.ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సహకారం కావాలన్నా తమ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమంలో చంద్రబాబు నాయుడుతో పోటీ పడి పని చేసే అవకాశం తనకు గతంలో వచ్చిందని నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమంలో ప్రపంచానికి తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలవాలన్నారు. తెలంగాణలో హెల్త్ టూరిజం హబ్?ను ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం ఆలోచిస్తోందని ఈ సందర్భంగా వెల్లడిరచారు. అన్ని రకాల వైద్య సేవలు అందేలా హెల్త్ టూరిజం హబ్ ఉంటుందని చెప్పారు. ఇందులో బసవతారకం ఆసుపత్రికి చోటు ఖచ్చితంగా ఉంటుందని భరోసా కల్పించారు.



వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్?ను ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు ప్రకటించారు. ప్రపంచ దేశాల నుంచి ఎవరైనా హైదరాబాద్?కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందుతాయనేలా తీర్చిదిద్దుతామన్నారు. రాజకీయం, సంక్షేమం ఈ రెండిరటిని ఎన్టీఆర్ వారసత్వంగా ఇచ్చారని కీర్తించారు.ఎన్టీఆర్ మూడో తరం కూడా దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. నందమూరి బాలకృష్ణ తనను 25వ వార్షికోత్సవంకు రావాలని కోరుతున్నారు.. 30వ వార్షికోత్సవానికి కూడా తానే వస్తానని సీఎం రేవంత్ చెప్పారు. ఆస్పత్రి లీజ్ వివాదాన్ని క్యాబినెట్ నిర్ణయం తీసుకుని పరిష్కరించామన్నారు.గతంలో తాను 12 గంటలు పని చేస్తే చాలు అనుకునే వాడిని.. కానీ పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి 18 గంటలు పని చేసే వ్యక్తిఅని చెప్పారు. ఒక ఆటగాడి నైపుణ్యం తెలియాలి అంటే మరొక మంచి ఆటగాడితో పోటీ పడాలన్నారు. ఇప్పుడు ఏపీలో సీఎంగా చంద్రబాబు ఉన్నారని.. దీంతో తనతో సహా రాష్ట్రంలోని అధికారులంతా అంతే ధీటుగా 18 గంటలు పని చేయాల్సిన అవసరం ఏర్పడిరదన్నారు.

మూడోతరం అయిన లోకేష్ బాబు, భరత్ రాజకీయాల్లో, సంక్షేమంలో ఎలాంటి మార్క్ కనబరుస్తారో చూడాలని సీఎం రేవంత్ తన అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. తెలంగాణలో హెల్త్ టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లో ఇండో అమెరికన్ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి 24వ వార్షికోత్సవంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేసిన ప్రసంగంలో హెల్త్ టూరిజం హబ్ గురించి ప్రకటించారు. అన్ని రకాల వైద్య సేవలు అందేలా హెల్త్ టూరిజం హబ్ ఉంటుందన్నారు. ఇందులో బసవతారకం ఆసుపత్రికి చోటు ఖచ్చితంగా ఉంటుందని.. వెయ్యి ఎకరాల్లో హెల్త్ టూరిజం హబ్ ను ఏర్పాటు చేయాలనుకుంటున్నామని తెలిపారు. ప్రపంచ దేశాల నుంచి ఎవరైనా హైదరాబాద్ కు వస్తే అన్ని రకాల వైద్య సేవలు అందుతాయనేలా తీర్చిదిద్దుతామన్నారు. ఎన్టీఆర్ ఆలోచనతో ఏర్పడ్డ ఈ ఆసుపత్రి 24 ఏళ్లుగా కోట్లాది మందికి సేవలందించడం సంతోషమని రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు సేవలందించే ఉద్దేశంతో ఆనాడు ఎన్టీఆర్ ఈ ఆసుపత్రి నిర్మాణం చేశారన్నారు. ఎన్టీఆర్ ఆలోచన విధానాలను కొనసాగించాలని చంద్రబాబు నాయుడు ఆసుపత్రిని పూర్తి చేసి పేదలకు సేవలు అందించేలా చేశారని అభినందించారు. పేదలకు వైద్య సేవలు అందించాలన్న ఎన్టీఆర్ ఆలోచనలు అమలవుతున్న తీరు చూసి ఆయన మనల్ని స్వర్గం నుంచి ఆశీర్వదిస్తారన్నారు. పేదలకు క్యాన్సర్ వ్యాధి నుంచి బయటపడేయడానికి, వైద్యరంగానికి విశేష కృషి చేసిన ఎన్టీఆర్ బసవతారం ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# రాంగ్ రూట్ లో వస్తే కేసే

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

హైదరాబాద్‌లో కొందరు వాహనదారులు.. భయం, భక్తి లేకుండా వ్యవహరిస్తున్నారు. ట్రాఫిక్ పోలీస్ ఉండే సర్కిల్ వద్ద కూడా రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్నారు. అయితే ఇటీవల ఎక్కువగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో రాంగ్ రూట్ డ్రైవింగే ప్రధాన కారణమని గుర్తించిన పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ట్రాఫిక్ రూల్స్ మరింత స్ట్రిక్ట్‌గా అమలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు యాక్షన్‌లోకి దిగారు సైబరాబాద్ పోలీసులు. అంతేకాదు రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపేవారిపై.. 336 సెక్షన్ కింద కేసు ఫైల్ చేయడం షుర్ చూశారు. రాంగ్‌రూట్‌లో వచ్చి పట్టుబడిన వాహనదారులపై సంబంధిత లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లో ఈఎఫ్‌ఐ నమోదు చేసి, చార్జ్‌షీట్ ఫైల్ చేస్తున్నారుశుక్రవారం ఒక్కరోజే సైబరాబాద్ కమిషనరేట్ జోన్‌లో రాంగ్ రూట్‌లో వాహనాలు.. నడిపిన 93 మందిని గుర్తించి కేసులు బుక్ చేశారు. అందులో 11 మందిపై ఈఎఫ్‌ఐ నమోదు చేశారు. అత్యధికంగా గచ్చిబౌలి పీఎస్ పరిధిలో 32 మంది రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తూ పట్టుపడినట్లు తెలిపారు. వారిలో నలుగురిపై ఈఎఫ్‌ఐలు నమోదు చేశామన్నారు. ఐఖఊః పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదుగురు పట్టుబడగా, ఒకరిపై ఈఎఫ్‌ఐ ఫైల్ అయింది. రాంగ్‌రూట్‌లో వాహనాలు నడపడం వల్ల రాంగ్‌సైడ్ వచ్చే వాహనదారులకే కాకుండా.. సవ్యమైన మార్గంలో వస్తున్నవారు కూడా ప్రమాదాలకు గురవుతున్నారు. ఫైన్స్ వేసినా కొందరిలో మార్పు రావడం లేదు. అందుకే ఇలా నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారిపై సెక్షన్ 336 కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుల్లో మూడేండ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుంది. ఇలా రాంగ్ రూట్స్‌లో వాహనాలు నడిపేవారిని ట్రాక్ చేసేందుకు.. పలు ప్రాంతాల్లో ఏఎన్‌పీఆర్ కెమెరాలు ఏర్పాటు చేశారు. సో.. ఇకపై రాంగ్ రూట్‌లో వెళ్లారంటే.. మీరు జైలుకు వెళ్లాల్సిందే.

# పోలీసులపై రాళ్లదాడి

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

హైదరాబాద్ లోని మియాపూర్ దీప్తిశ్రీ నగర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. దీప్తిశ్రీనగర్ సర్వే నంబర్ 100,101 లో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలంలో నిరుపేదలు వందలాదిగా గుడిసెలు వేసుకున్నారు. ఆ గుడిసెలు ఖాళీ చేయించేందుకు పోలీసులు వెళ్లడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గుడిసెలను ఖాళీ చేసేందుకు అక్కడి ప్రజలు నిరాకరించారు. ఇక్కడి నుంచి వెళితే మాకు నీడ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని నమ్మించి మోసం చేసిందని వాపోయారు. కనీసం ఈ ప్రభుత్వమైనా స్పందించి తమకు అక్కడే పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**ప్రచారంతో భారీగా తరలివచ్చిన జనం**

అనుమతి లేకుండా ఏర్పాటు చేసుకున్న గుడిసెలు తొలగించి.. ఖాళీ చేయించేందుకు అధికారులు, పోలీసులు ప్రయత్నించగా అక్కడ ఉద్రిక్తత నెలకొంది. శేరి లింగంపల్లి మండలం మియాపూర్ పరిధిలో హెచ్ఎండీఏ భూమి ఉంది. ఇక్కడ ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నారనే ప్రచారంతో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఇక్కడ దాదాపు రెండు వేల మంది వరకు గుడిసెలు వేసుకుని మూడు నాలుగు రోజులుగా అక్కడే నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం హెచ్ఎం డీఏ అధికారులు మియాపూర్ పోలీసులతో కలిసి వారిని ఖాళీ చేయించేందుకని వెళ్లారు. ముందుగా అక్కడి ప్రజలతో మాట్లాడేందుకు అధికారులు ప్రయత్నించారు. ప్రభుత్వాలు ఇళ్లు ఇస్తామని హామీలు ఇస్తున్నాయి, కానీ అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
స్థలాలు ఇచ్చే వరకు కదిలేదే లేదుతమకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు అక్కడి నుంచి కదిలేది లేదని భైఠాయించారు. సాయంత్రం వరకు హెచ్ఎండీఏ అధికారులు, పోలీసులు అక్కడే ఉండి పరిస్థితిని



సమీక్షించారు. మియాపూర్ఏసీపీ నర్సింహారావు వెళ్లి గుడిసెలు వేసిన వారితో మాట్లాడే ప్రయత్నం చేశారు. ఆ స్థలంపై సుప్రీం కోర్టులో కేసు నడుస్తుందన్నారు. ప్రస్తుతం ఇది హెచ్ఎండీఏ అధీనంలో ఉందని వారికి వివరించారు. స్థలం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే తమపై కేసులు నమోదు చేయాల్సి వస్తుందని వారిని హెచ్చరించారు. అయినా అక్రమణదారులు తగ్గకుండా స్థలాలు ఇచ్చేవరకు వెళ్లేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో పోలీసులు వారిని చెదరగొట్టే ప్రయత్నం చేశారు.

**పోలీసులపై రాళ్లు పరిస్థితి ఉద్రిక్తం**

గుడిసెలు ఖాళీ చేయించేందుకు వచ్చిన పోలీసులు, అధికారులతో వాగ్వాదానికి దిగి వారిపై రాళ్లు రువ్వారు. దీంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని శుక్రవారం వందలాది మంది మహిళలు శేరిలింగంపల్లి తహాశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. దీప్తిశ్రీనగర్ నుంచి తహసీల్దార్ ఆఫీసు వరకు భారీ ర్యాలీగా తీశారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం అనుకున్న స్థాయిలో విజయవంతం కాకపోవటంతో నగర శివార్లలో చాలా చోట్ల పేదలు గుడిసెల్లోనే నివసిస్తున్నారు. మరి, ప్రస్తుత ప్రభుత్వం ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తుందో చూడాలి మరి.

# అనారోగ్యం కారణంగానే ఆత్మహత్య

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు**

కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇంట్లో విషాదం నెలకొంది. మేడిపల్లి సత్యం భార్య రూపా దేవి అల్వాల్ లోని ప్రెసిడెంట్ కాలనీలో తన నివాసంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆమె మృతదేహాన్ని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి అక్కడ నుంచి ఉదయం పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. రూపాదేవి సత్యంకు ఒక పాప, ఒక బాబు ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆత్మహత్యకు గల కారణాలను ఆరా తీస్తున్నారు. కాగా రూపా దేవి ఆత్మహత్య చేసుకున్న సమయంలో మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది. మేడిపల్లి సత్యం 12 ఏళ్ల క్రితమే రూపాదేవిని ప్రేమించి వివాహం చేసుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ముందుగా బషీరాబాద్ లోని విల్లాస్ లో నివాసం ఉండేవారు. ఇటీవల కాలంలో అల్వాలలోని పంచశీల కాలనీలో రోడ్ నెంబర్ 12లో నివాసం ఉంటున్నారు. గతంలో మేడ్చల్ జిల్లాలోని మునిరాబాద్ లో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తుండగా ఆ తర్వాత బదిలీలలో భాగంగా వికారాబాద్ రూపా దేవిని ట్రాన్స్‌ఫర్ చేశారు. ప్రస్తుతం మేడ్చల్ మండలంలో రావల్ కోల్ ప్రభుత్వ పాఠశాలలో సోషల్ టీచర్ గా పని చేస్తున్నారు. రూపా దేవి గత మూడు రోజులుగా విధులకు హాజరు కావడం లేదని తోటి ఉపాధ్యాయులు తెలిపారు. అందరితో మమేకమై ఉండే రూపా దేవి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమంటున్నారు తోటి ఉపాధ్యాయులు. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ ఎంత ధైర్యంగా ఉండేటటువంటి వ్యక్తి ఈరోజు తమ మధ్య లేకపోవడం దురదృష్టకరమంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. ఆమె మరణం పట్ల విద్యార్థులు సైతం షాక్‌కు గురయ్యారు. అల్వాల్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రాత్రి 11 గంటల సమయంలో పోలీసులకు ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు ఫిర్యాదు



రాగా, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గత మూడు సంవత్సరాల నుంచి ఆమె అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లుగా రూపా దేవి కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. రాత్రి భోజనం చేసిన తర్వాత తీవ్ర కడుపు నొప్పి వచ్చినట్లు కుటుంబీకులు తెలిపారు. అయితే గదిలోకి వెళ్లిన ఆమె.. భర్త సత్యంకి కాల్ చేసి తన సమస్యను చెప్పుకొని ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. ఇదిలా ఉండగా, మొదటగా భార్యాభర్తల మధ్య భేదాలు కారణంగా రూపా దేవి ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. కానీ అలాంటిదేమి లేదని, అనారోగ్య సమస్యల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు వెల్లడిరచారు. ఆమె అంత్యక్రియలు తిరుమలగిరి స్మశాన వాటికలో నిర్వహించారు

# హడావిడి తప్ప ఆచరణ లేదు

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

కేబినెట్ లో చర్చించి రుణామాఫీ చేసినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడి చేస్తోందని బీఆర్ఎస్ విమర్శించింది. రూ.31 వేల కోట్లలో ఒక్క రూపాయి రుణమాఫీ చేయకుండానే దానిని పెద్ద సాయంగా రేవంత్ ప్రభుత్వం బూతద్దంలో చూపుతుందని ఆ పార్టీ నేతలు మండిపడ్డారు. క్యాబినెట్ చర్చ కాగానే రుణమాఫీ చేసినట్లు ఒక సెక్షన్ మీడియా చిత్రీకరిస్తున్నదని, పిల్ల పుట్టక ముందే మీడియా కళ్లు కుడుతుందని విమర్శించారు. ఏడు నెలల తర్వాత చర్చ జరిగినందుకు సిగ్గుపడాలి . దాని గురించి మీడియా వార్తలు రాయాలని బీఆర్ఎస్ సలహా ఇచ్చారు. 'ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం' అన్నట్లు మీడియా తీరు ఉంది. బీఆర్ఎస్ పాలనలో ఒక్క రోజు ఆలస్యమైతే మీడియా, మేధావులు ఒంటి కాలి మీద లేచేవారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిరంజన్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు మీడియాతో మాట్లాడారు. రైతాంగం ఉసురుపోసుకుంటున్నా ఇప్పుడు మేధావులు నోరెత్తడం లేదు .. మీడియా ప్రభుత్వానికి మద్దతు పలుకుతుందన్నారు. డిసెంబరు 9 రుణమాఫీ అని చెప్పి .. హోల్ సేల్ గా 70 లక్షల మంది రైతులను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ వట్టి బోగస్ .. 5 ఎకరాల వరకు ఉన్న రైతులకు రుణమాఫీ అంటున్నారు.. 5 ఎకరాలు ఉన్న వారికి రూ.2 లక్షల రుణం ఏ బ్యాంకు ఇవ్వదన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు. అసలు ఏ క్యాటగిరీ, ఏ ప్రాతిపదికన రుణమాఫీ చేస్తుందో ప్రభుత్వం వివరాలు విడుదల చేయాలని డిమాండ్ లచేశారు. హామీల అమలులో కాంగ్రెస్ విఫలం అయిందని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సీజన్లు అయిపోయిందన్నారు.ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ ను స్థాయికి మించి దుర్భాషలాడారని.. రైతుబంధు రెండు పంటలకు కాదు మూడు పంటలకు ఇస్తానన్నాడని రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎకరాకు రూ.15 వేలు కాదు, పాత రూ.10 వేలు రైతుబంధు కు కూడా గతిలేదన్నారు. ఏరొక్క పౌర్ణమి నాటికి నదులు పారాలి కానీ.. పుణ్యాత్ములు అడుగుపెట్టిన కాలమహిమో ఏమో ఇంత వరకు నీళ్లు రాలేదన్నారు. రైతు భరోసా మార్గదర్శకాల కోసం జులై 15 వరకు గడువు పెట్టుకున్నారు .. అప్పటికి వానాకాలం సగం అయిపోతుందన్నారు. పట్టాదారు పాస్ బుక్ ఉన్న ప్రతి రైతుకూ రైతుబంధు ఇచ్చామని.. కొండలు, గుట్టలకు రైతుబంధు ఇచ్చారని ఆరోపించారు. మరి ఇటీవల ఇచ్చాం అని చెప్పుకుంటున్న రైతుబంధు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. 68.99 లక్షల



మంది రైతులకు బీఅర్ఎస్ పార్టీ 11 విడతల్లో రూ.72,815 కోట్లు ఒక్క రైతుబంధు కింద రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఒక కోటి 52 లక్షల ఎకరాలకు రైతుబంధు వర్తింపచేశామని.. లోపాలను గత ఏడు నెలలలో కాంగ్రెస్ ఎందుకు సరిచేయలేదని ప్రశ్నించారు. ప్రతి 5 వేల ఎకరాలకు ఒకటి చొప్పున రాష్ట్రంలో 2603 క్లస్టర్లు ఉన్నాయని.. తెలంగాణ ప్రభుత్వ డాటా ఆధారంగానే కేంద్రం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన అమలు చేసిందని గుర్తు చేశారు. కొన్ని క్లస్టర్లను ఎంపిక చేసుకుని కలెక్టర్లతో రాండమ్ గా సర్వే చేస్తే ఒక్క రోజులో పూర్తవుతుందన్నారు. ఆధునిక యుగంలో అన్ని అవకాశాలు ఉన్నారైతులకు రైతుబంధు ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుటిల యత్నాలు చేస్తుందని విమర్శించారు. రైతుభీమా, ఉచిత కరంటు, పంటల కొనుగోళ్లు, విత్తనాలు, ఎరువుల సబ్సిడి, మైనర్ ఇరిగేషన్, కొత్త ప్రాజెక్టుల నిర్మాణంతో రైతాంగానికి అండగా నిలిచామని.. తెలంగాణలో వ్యవసాయ రంగం అభివృద్ధితో తెలంగాణ తలసరి ఆదాయం పెరిగి దేశానికి తోడ్పాటు అందించిందన్నారు. తెలంగాణలో 92.5 శాతం భూమి 5 ఎకరాల లోపు రైతుల వద్దనే ఉంది .. 5 నుండి 6 శాతం రైతుల వద్ద పది ఎకరాల వరకు భూమి ఉందన్నారు. రుణమాఫీ, రైతుభరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతుల తరపున రైతులతో కలిసి పోరాడతామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# సంపాదాకీయం

## పార్టీ నిర్మాణంలో లోపమే కొంప ముంచుతుందా ?

తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల పరిస్థితి రోజు రోజుకు దారుణంగా తయారవుతోంది. ప్రతిపక్షానికే పరిమితమైన కొంతమంది ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి కారణాలు, దారులు వెతుక్కుంటారు. గతంలో అధికారం అనుభవించిన పార్టీలను తిట్టి ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీల్లోకి జంప్ అయిపోతారు. వైసీపీ, బీఆర్ఎస్ విషయంలో కూడా పరిస్థితి అలాగే ఉంది. ఒకరిద్దరు సహజంగా పార్టీలు మారుతారు. బీఆర్ఎస్ నుంచి ఇప్పటి వరకు ఆరుగురు మాత్రమే పార్టీని వీడారు. మిగిలిన వారంతా కేసీఆర్ తోనే ఉన్నారు.ఇక వైసీపీ విషయానికి వచ్చినట్టు అయితే.. ఇంకా ఫిరాయింపులు మొదలుకాలేదు. అంటే.. పరిస్థితులు మరీ చేతులు దాటిపోయేలా లేవు. కానీ.. బీఆర్ఎస్, వైసీపీ భవిష్యత్ పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దానికి కారణం పార్టీ ఫిరాయింపులో, నేతలు కండువాలు మార్చేస్తారనో కాదు. ఆ పార్టీల అధినేతలు పార్టీ నిర్మాణం విషయంలో చేసిన పొరపాట్లు. గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా పార్టీ బలంగా ఉండేలా కేసీఆర్, జగన్ పార్టీలను నిర్మించలేదు. కేవలం అధికారంలో ఉన్నపుడు హంగులు మాత్రమే అద్దారు. ఇప్పుడు అధికారం పోయిన తర్వాత ఆ హంగులన్ని రాలిపోతున్నాయి. తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. టీడీపీ, కాంగ్రెస్ శ్రేణులను పార్టీలో చేర్చుకుంది. 2014 కంటే ముందు కొన్ని జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి కనీసం బలం లేదు. అలాంటి దగ్గర టీడీపీ నేతలతో ఆ గ్యాప్ నింపుకుంది. అంటే ఇతర పార్టీ నాయకులను తమలో కలుపుకుందే తప్పా.. సొంతగా పార్టీ క్యాడర్ ను తయారు చేసుకోలేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉంది కాబట్టి.. ఆ నేతలు కూడా కేసీఆర్ తో కలిశారు. ఇప్పుడు అధికారం కోల్పోయింది కాబట్టి వాళ్లంతా పక్కచూపులు చూస్తున్నారు. ఇక ఏపీలో వైసీపీ విషయానికి వచ్చినట్టు అయితే.. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ నేతలకు వైసీపీ ఓ వేదికగా కనిపించింది. జగన్ కూడా ఇదే మంచి అవకాశంగా భావించి వచ్చినవారికి వైసీపీ కండువా కప్పేశారు. పార్టీ నిర్మాణం అయిపోయిందని అనుకున్నారే తప్పా.. ఇదే భవిష్యత్‌లో తనకు ప్రమాదంగా మారుతందని అంచనా వేయలేదు. రేపటి రోజున ఏపీలో కాంగ్రెస్ బలపడుతుందని కొంచెం నమ్మకం కలిగినా.. వైసీపీ నేతలంతా హస్తం గూటికి చేరిపోవడం ఖాయం. ఇప్పటికే అదే అభిప్రాయంలో చాలా మంది ఉన్నారు. ఇక టీడీపీ విషయానికి వచ్చినట్టు అయితే.. వైసీపీ, బీఆర్ఎస్ కు పూర్తి భిన్నంగా ఉంటుంది. టీడీపీని చంద్రబాబు బలంగా నిర్మించారు. అందుకే.. 70శాతానికి మించి టీడీపీ ఎమ్మెల్యేల రాజకీయ ప్రస్థానం ఆ పార్టీ నుంచి మొదలవుతుంది.అంటే.. టీడీపీ స్కూల్‌ల్లోనే వాళ్లు ఓనమాలు దిద్దారు. అలాంటి వారు ఒకరిద్దరు పార్టీని వీడి వెళ్లిపోయినా.. మెజారిటీ నేతలు ఉంటారు. అందుకే.. 2004, 2009లో ఓడిపోయినా మళ్లీ 2014లో టీడీపీ గెలిచింది. 2019లో ఓడిపోయినా 2024లో మళ్లీ గెలిచింది. ఎందుకంటే సహజంగానే ప్రాంతీయ పార్టీల్లో నాయకుడే సర్వస్వంగా ఉంటుంది. అందుకు తగ్గట్టుగానే వైఎస్ జగన్ అనే నాయకుడే ఆ పార్టీకి జెండా, ఎజెండా అన్నట్టుగా ప్రజల్లో ప్రచారం కూడా సాగుతుందిసామాన్య జనం కూడా జగన్‌ని గమనంలో ఉంచుకుని మాత్రమే ఆయన పార్టీ గుర్తు ఫ్యాన్‌కు ఓట్లు వేసిన సంగతిని అంతా అంగీకరిస్తారు. వైసీపీ నాయకులు కూడా జగన్‌ను జనం ఆదరించడం వల్లనే తాము గెలిచామని పలు సందర్భాల్లో చెప్పడం గమనార్హం. ''ఒక రాజకీయ పార్టీగా వ్యవహరించలేకపోతున్నాయి. గతంలో ఎవరు అధికారంలో ఉన్నా ప్రభుత్వం, పార్టీ రెండు కన్నుల్లా ఉండేవి. ఇప్పుడు పూర్తిగా ప్రభుత్వ వ్యవహారాలకే పరిమితమయ్యారు.ఇలాంటి సమయంలో పార్టీ నిర్మాణం మీద, కార్యకలాపాల మీద దృష్టి కనిపించడం లేదు. ఎన్టీఆర్ మాదిరిగానే జగన్‌కు కూడా సొంత ఛరిష్మా ద్వారా అధికారం దక్కినా ఎన్టీఆర్ తరహాలో ఓ యంత్రాంగాన్ని జగన్ సిద్ధం చేసుకోలేకపోయారని అభిప్రాయపడ్డారు.ముగ్గురు, నలుగురు మినహా పాలన, పార్టీ వ్యవహారాలను చక్కదిద్దే వారే కనిపించని స్థితి తెచ్చుకున్నారని ఆయన చెప్పుకొచ్చారు.కరోనా సహా వివిధ కారణాలతో గడిచిన మూడేళ్లుగా స్థానిక ఎన్నికలు మినహా పార్టీల రాజకీయ కార్యాచరణ పెద్దగా కనిపించలేదు. తాజాగా ఇటీవల నియోజకవర్గ ప్లీనరీలు, జిల్లా స్థాయి ప్లీనరీలతో సమావేశాలు నిర్వహించారు. ఆయా సమావేశాల్లో పలువురు తమ అసంతృప్తిని వెళ్లగక్కారు. ఎమ్మెల్యేలు సైతం కార్యకర్తల సమస్యల గురించి వాపోవాల్సి వచ్చింది.పార్టీ నిబంధనావళిలో కూడా కొన్ని మార్పులకు సిద్ధమయ్యారు.కింజరాపు ఫ్యామిలీ, విజయనగరం రాజులు లాంటి వారు, అయ్యన్న పాత్రుడు, గోరంట్ల బచ్చయ్య చౌదరి ఇలాంటి వారంతా టీడీపీలోనే రాజకీయ ప్రస్థానాన్ని మొదలు పెట్టారు. అందుకే అంత ఈజీగా పార్టీ మారరు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు ఎన్ని ప్రలోభాలు ఎదురైనా టీడీపీతోనే ఉంటారు. ఎందుకంటే వారి పుట్టుక అక్కడే మొదలైంది. పార్టీ నిర్మాణం బలంగా ఉంటే..నేతలు అంటిపెట్టుకొని ఉంటారు. కానీ, బీఆర్ఎస్, వైసీపీ మాత్రం ఇతర పార్టీల నుంచి నాయకులను ఇంపోర్టు చేసుకుంది. అధికారం కోసం వచ్చిన నేతలు.. అధికారం పోతే వెళ్లిపోతారు.




# కొడంగల్ సీఎం తాలూకు

**వికారాబాద్ ప్రభాత సూర్యుడు**

ఏపీ ఎన్నికల సందర్భంగా 'పిఠాపురం ఎమ్మెల్యే తాలూకు' అంటూ తెగ హడావిడి చేసిన టాగ్ లైన్ కాస్త తెలంగాణకు పాకింది. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ కు చెందిన నరేష్ అనే యువకుడు 'కొడంగల్ సీఎం తాలూకు' అని నెంబర్ ప్లేట్ పైన రాయించుకున్నాడు. పోలీసులు ఆపి నెంబర్ ప్లేట్ పైన ఇలా రాయించు కోకూడదు అంటే నేను సీఎం మనిషిని నన్నే ఆపుతారా అంటూ పోలీసులకు వాగ్వివాదం చేయడంతో, చేసేదేమీ లేక పోలీసులు ఆ బైక్ ను సీజ్ చేశారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# బోనాలకు భారీ బందోబస్తు

**డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్**



**సికింద్రాబాద్ ప్రభాత సూర్యుడు**
సికింద్రాబాద్ లోని ప్రతిష్టాత్మక ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరను పురస్కరించుకొని దేవాలయ ఆవరణలో నార్త్ జోన్ డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ జాతర విజయవంతం కోసం, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వంలోని అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లపై నిమగ్నమై ఉన్నారని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఇంకా ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే చెప్పాలని కోరినట్లు పేర్కొన్నారు. జూలై 21న జాతర, 22న రంగం భవిష్యవాణి, అంబారీ ఊరేగింపు ఉంటుందని దానికి తగ్గట్టుగా సీసీ కెమెరాలను, భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడిరచారు..

# జూడాల నిరసన

**సికింద్రాబాద్ ప్రభాత సూర్యుడు**
కళ్లకు గంతలు కట్టుకొని గాంధీ హాస్పిటల్ లో జూడాలు వినూత్న నిరసన చేశారు. తమకు స్టైఫండ్ రెగ్యులర్ గా ఇవ్వాలని, సెక్యూరిటీ కల్పించాలని, ఉస్మానియా హాస్పిటల్ కు నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జూడా రాష్ట్రధ్యక్షుడు శ్రీ హర్ష మాట్లాడుతూ తమ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఉద్దేశ్యంతోనే నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. తమ సమస్యలపై ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రాకుంటే సోమవారం నుండి అత్యవసర సేవలు మినహా అన్ని సేవలను నిలిపి వేస్తామని హెచ్చరించారు. పక్క రాష్ట్రంలో వలె ఇక్కడ కూడా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేయాలన్నారు.. మా డిమాండ్లన్ని మా కోసం కాదు, ప్రజల కోసం, భవిష్యత్ తరాల కోసమేనని ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు



# వ్యవసాయ మార్కెట్లలో 1000 కోట్ల అవినీతి

**న్యాయవాది రాపోలు భాస్కర్**

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు**
తెలంగాణ లో వ్యవసాయ మార్కెట్లలో గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు, అధికారుల వేలాది కోట్ల కుంభకోణం పై ఏసీబీ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు చేపట్టాలని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిర్యాదు చేశారు. మలక్ పేట కళ్యాణ్ నగర్ లో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హయంలో సుమారు 1000 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. నాటి సంబంధిత మంత్రి, ఎమ్మెల్యేల పాత్ర ఉందని ఆరోపించారు. అధికారుల అక్రమ డెప్యూటషన్లు సంవత్సరాలుగా బదిలీలు లేకుండా తిష్ట వేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డుల నిర్మాణాల కాంట్రాక్టు లలో గోలమాల్, కమిషన్ ఏజెంట్ల లైసెన్స్ ల జారీ లో చేతి వాటం ప్రదర్శించారని వివరించారు. జంట నగరాల్లో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో 2015 ఏర్పాటు చేసిన మన కూరగాయల స్టాల్స్ పథకంలో సుమారు వంద కోట్ల అవినీతి జరిగిందని అన్నారు.రైతులను అన్యాయం చేసినా అధికారులు గత ప్రభుత్వం ప్రజా ప్రతినిధుల వ్యవహారాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# కేటీఆర్, హరీష్ రావులు రాజీనామాలు సిద్ధం చేసుకోవాలి

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**



జగిత్యాల ప్రభాత సూర్యుడు
జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ హరీష్ రావు రాజీనామా పత్రాన్ని సిద్ధం చేసుకోండి. ఏక కాలంలో మొత్తంలో రైతు రుణమాఫీ చేస్తునం. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు కూడా నష్ట పరిహారం అందిస్తాం. దేశంలో ఎక్కడా లేని విధానం పంటల బీమా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వరికి మద్దతు ధరకు అదనంగా 500 బోనస్ చెల్లిస్తాం. రాష్ట్రం లో కనుమరుగైన బి ఆర్ ఎస్ పార్టీ గురించి మేము మేము ఆలోచన చేయము. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరడం అవకాశవడానికి నిదర్శనం. కాంగ్రెస్ పార్టీ సుస్థిరంగా ఉందని అన్నారు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆగస్ట్ 15 లోపల ఏక కాలంలో రెండు లక్షలు చెల్లించాలనే మంత్రి వర్గ నిర్ణయం తీసుకోవడం పై రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డీ కి కృతజ్ఞతలు తెలిపారు. ధాన్యం సేకరణలో రైతుల వెంట ఉండి సేకరించాం. సీఎం రేవంత్ రెడ్డీ కి కృతజ్ఞతగా ప్రతి మండలంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించలి. కేటీఆర్, హరీష్ రావు రాజీనామ పత్రం పట్టుకొని సిద్ధం గా ఉండాలని అన్నారు.

# క్యూ కడుతున్న గులాబీ టీమ్ ?

**ఒక్కొక్కరిగా కాంగ్రెస్ లోకి వలసలు**



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**
భారత రాష్ట్ర సమితిలో అంతర్గతంగా అలజడి రేగుతోంది. ఊహించని విధంగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో బీఆర్ఎస్ పడిపోయింది. ఆయన ఇంటి మందు ధర్నా చేసేందుకు బాల్క సుమన్ నేతృత్వంలో కొంత మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించారు. కానీ ఈ సమావేశం జరుగుతున్న సమయంలోనే.. ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డిని కలిశారు. దీంతో పార్టీ నుంచి వలసలు చాలా పెద్ద స్థాయిలో ఉంటాయన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. పార్టీ ముఖ్య నేతలంతా ఇతర పార్టీల్లోకి క్యూ కడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక సీట్లలో డిపాజిట్లు కూడా కోల్పోవడంతో చాలా మంది నేతలు రాజకీయ భవిష్యత్ పై ఆందోళన చెందుతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్, బీజేపీల నుంచి వారిపై ఒత్తిడి వస్తోంది. ప్రస్తుతం 35 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్లో ఉన్నారు. వీరిలో కనీసం ఇరవై మందిని పార్టీలో చేర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. మిగతా వారిపై బీజేపీ వల విసురుతోంది. పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిపై ఈడీ దాడులు రాజకీయమేనని అనుకుంటున్నారు. ఎమ్మెల్యేలను బుజ్జగించేందుకు బీఆర్ఎస్ హైకమాండ్ ప్రయత్నాలు చేస్తోంది. కొద్ది రోజుల కిందట నలుగురు ఎమ్మెల్యేలను కేసీఆర్ ఫామ్ హౌస్కు పిలిపించుకుని మాట్లాడారు. కానీ వారెవరూ పార్టీలో ఉండే అవకాశాలు కనిపించడం లేదు. పార్టీ మారుతారని భావిస్తున్న మరికొంత మంది ఎమ్మెల్యేలతోనూ కేసీఆర్ మాట్లాడుతున్నారు. అయితే చాలా మంది స్పందించడం లేదు. గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి సహా చాలా మంది ఇప్పటికే కాంగ్రెస్లో చేరేందుకు ఏర్పాట్లు చేసుకున్నారని అంటున్నారు. పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అసెంబ్లీ సమావేశం కాబోతోంది. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరవ్వాలని అనుకుంటున్నారు. అంతకు ముందే ఆయనకు ప్రతిపక్ష నేత హోదా పోయేలా చేయాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా ప్రయత్నిస్తోందని చెబుతున్నారు. బీజేపీ కూడా ఎమ్మెల్యేలను ఆకర్షించి ప్రధాన ప్రతిపక్షంగా తామే వ్యవహరించాలని బీజేపీ అనుకుంటోందని అంటున్నారు. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమకలాకర్ ఇప్పటికే చర్చలు పూర్తి చేసినట్లుగా చెబుతున్నారు. ఎమ్మెల్యేలు కాకుండా ఇతర పార్టీ ముఖ్య నేతలు కూడా వలస బాటలో ఉండటం బీఆర్ఎస్ను ఇబ్బంది పెట్టేదే. ఈ సంక్షోభాన్ని కేసీఆర్ ఆపగలుగుతారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల వరకూ బలంగా ఉన్న బీఆర్ఎస్ ఆ ఎన్నికల్లో ఓడిపోవడంతో పరిస్థితి ఒక్క సారిగా తిరగబడిరది. ఇతర రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేయడానికి ప్రణాళికలు వేసుకుంటే ఒక్క ఓటమితో సొంత రాష్ట్రంల పార్టీ నేతల్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిరదన్న ఆందోళన బీఆర్ఎస్ నేతల్లో వ్యక్తమవుతోంది.

**పోచారం అసంతృప్తికి కారణం అదేనా**
మాజీ స్పీకర్, బీఆర్ఎస్ నేత పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పోచారంతో పాటు ఆయన కుమారుడు భాస్కర్ రెడ్డికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్లో కీలకంగా వ్యవహరించిన నేత కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీ శ్రేణులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు. అసలు పోచారం పార్టీని వీడేందుకు గల కారణాలపై పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చలు జరుగుతున్నాయి. అయితే కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర అసంతృప్తితో ఉన్న పోచారం పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. బీఆర్ఎస్ ఓడిపోయిన తర్వాత జరిపిన సమీక్షా సమావేశాలలో ఆయన మాట్లాడుతూ పార్టీలో సంస్థాగత మార్పులు తీసుకొని రావాలని, పార్టీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని సలహా ఇచ్చారు. పార్టీ అధిష్టానం ఆయన మాటలను పెడచెవిన పెట్టడమే ఈ అసంతృప్తికి కారణంగా తెలుస్తోంది. ఇలానే వ్యవహరిస్తే పార్టీ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందనే భావనలో పోచారం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అసంతృప్తితోనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారని పోచారం సన్నిహితవర్గాలు అనుకుంటున్నాయి. అయితే ఇప్పటికే పొచారం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చర్చలు ముగిశాయని, దానికి ఆయన కూడా సుముఖత వ్యక్తం చేయడంతోనే ఈ భేటీ జరిగిందని పార్టీ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి.



# నాకుటుంబాన్ని చంపేయండి

**ముద్రగడ**

**ఏలూరు - ప్రభాత సూర్యుడు**
ముద్రగడ పద్మనాభరెడ్డిగా పేరు మార్చుకున్న తర్వాత తొలిసారిగా మీడియా ముందుకొచ్చిన మాజీ మంత్రి మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ప్రజలతో తనను, తన కుటుంబాన్ని బూతులు తిట్టిస్తున్నారని, దాని బదులు తమ కుటుంబాన్ని చంపేయాలని కోరారు. మొత్తం తమ కుటుంబంలో ఏడుగురు ఉన్నారని, అందర్నీ చంపేయాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు ముద్రగడ. సవాల్ కి కట్టుబడి ఉన్నాను కాబట్టే తన పేరు మార్చుకున్నానని చెప్పారాయన.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పవన్ చేతుల్లో ఉన్నాయి కాబట్టి కాపులకు రిజర్వేషన్ సాధించాలన్నారు. ప్రత్యేక హోదా, వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసం పోరాడాలి అని గుర్తు చేశారు. సినిమాలు ఆపెయ్ పవన్.. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చాక సినిమాలు వదిలేశారని, పవన్ కళ్యాణ్ కూడా సినిమాలు వదిలేసి ప్రజాసేవ చేయాలని కోరారు ముద్రగడ. వైసీపీ సానుభూతిపరుల ఇళ్లపై దాడులు జరుగుతున్నాయని, వెంటే వాటిని ఆపేయాలన్నారు.

# మహిపాల్ రెడ్డిపై ఈడీ కేసు

**హైదరాబాద్ ప్రభాత సూర్యుడు**
పటాన్ చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఇళ్లు, ఆస్తులపై సోదాలు చేసిన ఈడీ సంచలన ప్రకటన చేసింది. మైనింగ్ పేరుతో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు మహిపాల్ రెడ్డి రూ.300 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు నిర్ధారణకు వచ్చారు. మైనింగ్ వ్యవహారంలో వీరి ద్వారా రూ.39 కోట్ల మేర ప్రభుత్వానికి నష్టం చేకూరినట్లు అధికారులు గుర్తించారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడి ఇల్లు, ఆఫీసులపై ఈడీ గత రెండు రోజులుగా సోదాలు చేపట్టింది. మనీ లాండరింగ్, హవాలా అనుమానాలతో ఈడీ ఆకస్మిక సోదాలు చేసింది. రియల్ ఎస్టేట్లో ఈ డబ్బు పెట్టారని గుర్తించిన ఈడీ సోదాలు పూర్తయ్యాక దీనిపై ఓ ప్రకటన చేసింది. మహిపాల్ రెడ్డి మైనింగ్ పేరుతో భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడ్డారని, దాని విలువ దాదాపు రూ. 300 కోట్ల మేర ఉంటుందని ఈడీ భావిస్తోంది. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సోదరులు చేసిన చర్యల కారణంగా ప్రభుత్వానికి రూ. 39 కోట్లు నష్టం వాటిల్లిందని ఈడీ పేర్కొంది. అక్రమంగా సంపాదించిన డబ్బును, రియల్ ఎస్టేట్ రంగంలో ఇన్వెస్ట్ చేశారని., కొంత డబ్బు బ్యాంక్ అకౌంట్లలో ట్రాన్స్ క్షన్ చేసినట్లు గుర్తించామని ఓ ప్రకటనలో ఈడీ అధికారులు ప్రకటించారు. తాము చేపట్టిన సోదాలతో రూ.19 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బినామీల పేర్ల మీద ట్రాన్సాక్షన్స్ జరిపారని, కొన్ని బ్యాంక్ లాకర్స్ని తెరిచి పూర్తి స్థాయిలో లెక్క కట్టాల్సి ఉందన్నారు. ఈడీ కేసులతో ఎమ్మెల్యేలను లొంగదీసుకోవాలని చూస్తున్నారుపటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇంటికి మాజీ మంత్రి సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వెళ్లి వారిని పరామర్శించారు. ఈడీ తనిఖీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో హరీష్ రావు వెంటన బీఆర్ఎ





స్ నేతలు సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాణిక్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, వంటేరు ప్రతాప్ రెడ్డి ఉన్నారు. అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను దర్యాప్తు సంస్థలైన ఈడీ, ఐటీ దాడులతో వేదిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంట్లో ఎలాంటి అవినీతి ఆస్తులు దొరకలేదని, కానీ తమ ఎమ్మెల్యేలను భయపెట్టి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. 'బిహార్, గుజరాత్ లలో నీట్ రాష్ట్రంలో లక్షల విద్యార్థులు నీట్ పరీక్ష వ్రాశారు, వారిభవిష్యత్తు అయోమంలో ఉంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒత్తిడికి గురి చేస్తుంది. అధికార పార్టీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బెదిరింపు ధోరణినికి పాల్పడుతున్నారు. మా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి చాలా ధైర్యంగా ఉన్నారు. ఆయన ఏ తప్పు చేయలేదు.. ఈడీకి ఏలాంటి అక్రమ ఆస్తులు దొరకలేదు. కానీ ఇంట్లో చిన్న పిల్లలు ఏడుస్తున్నా కర్కశంగా ఈడీ దాడులు చేయటం దారుణం. న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉందన్నారు హరీష్ రావు.

# కదులుతున్న 'నీట్' డొంక

**పాట్నా - ప్రభాత సూర్యుడు**
నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ 'కమ్ 'ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) యూజీ 2024 పరీక్షలో అక్రమాలు తవ్వేకొద్దీ బయటపడుతున్నాయి. బిహార్లో ఈ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు వచ్చిన వార్తలను గతవారం కేంద్ర విద్యాశాక, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తోసిపుచ్చింది. లీకేజీకి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవని ఆరోపణలు కొట్టిపారేసింది. ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నట్లు ఆరోపించాయి. అయితే, పేపర్ లీక్ నిజమేనని ఆధారాలతో సహా బయటికొచ్చింది. పరీక్ష ముందురోజు రాత్రే నీట్ ప్రశ్నపత్రం జవాబులతో సహా తమకు అందిందని బిహార్లో అరెస్టయిన నలుగురు పోలీసులకు వెల్లడిరచారు. ఈ వ్యవహారం ప్రస్తుతం దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం లేపుతోంది.బీహార్లో అరెస్టయిన నలుగురు విద్యార్థుల్లో అభిలాషి అనురాగ్ యాదవ్, అతని మామ దానాపూర్ మున్సిపల్ కౌన్సిల్లో జూనియర్ ఇంజనీర్గా పని చేస్తున్న సికందర్తో పాటు మరో ఇద్దరు విద్యార్థులు నితీష్ కుమార్, అమిత్ ఆనంద్ ప్రస్తుతం పోలీస్ కస్టడీలో ఉన్నారు. కోటాలోని కోచింగ్ హబ్లో పరీక్షకు సిద్ధమవుతున్న అనురాగ్ యాదవ్కు అతని మామ సికందర్ ఫోన్ చేసి పేపర్ లీక్ చేసేందుకు ప్లాన్ చేశానని, వెంటనే ఇంటికి రావాలని కోరాడు. వెంటనే మామవద్దకు చేరుకున్న అనురాగ్ యాదవ్ రాత్రికి రాత్రే జవాబులను చదివి కంఠస్థం చేశాడు. మరుసటి రోజు పరీక్ష కేంద్రానికి వెళ్లిన అనురాగ్ యాదవ్కు సరిగ్గా కంఠస్థం చేసిన ప్రశ్నలే రావడంతో అన్ని సమాధానాలు రాశాడు. అనురాగ్తోపాటు అతని స్నేహితులు నితీష్ కుమార్, అమిత్ ఆనంద్ అనే మరో ఇద్దరు విద్యార్థులకు కూడా సికిందర్ పేపర్ అందించాడు. వీరు నీట్ క్లియర్ చేయడానికి ఒక్కొక్కరి నుంచి రూ.30 నుంచి 32 లక్షల వరకు వసూలు చేసినట్లు నిందితులు పోలీసుల ఎదుట నేరాన్ని అంగీకరించడంతోపాటు.. ఇదే విషయాన్ని రాత పూర్వకంగా రాసిచ్చారు. దీంతో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం మరింత తీవ్రమైంది. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై దర్యాప్తునకు బిహార్ ప్రభుత్వం సిట్ను ఏర్పాటుచేసింది. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 14 మందిని అరెస్టు చేశారు. మరోవైపు నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం రాజకీయ రంగు పులుముకుంది.

# బొగ్గు గనుల విషయంలో బహిరంగ చర్చకు సిద్ధం

**ఎంపి రఘునందన్ రావు**



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**
మనుషులను మనుషులుగా చూడని ముఖ్యమంత్రులను వద్దని ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు నిరూపించారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. అందుకే ఉభయ రాష్ట్రాల ప్రజలు వారికి వ్యతిరేకంగా తగిన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. హైదరాబాద్ లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పలు అంశాలపై స్పందించారు. ఇందిరాగాంధీ వచ్చి పోటీ చేసిన తర్వాత మెదక్ అభివృద్ధి జరిగిందనడం ఉత్తమాట అని ఎంపీ వెల్లడిరచారు. అంతకు ముందే మెదక్ అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మెదక్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపిస్తామని రఘుందన్ రావు హామీ ఇచ్చారు. త్వరలో ఆర్ఆర్ఆర్ కూడా రాబోతుందని, పరిశ్రమలు నగరానికి దూరంగా తరలించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఐటీఐఆర్ను గతంలో మన్మోహన్ సింగ్ ప్రతిపాదించారని, ఐటీఐఆర్ కింద ఇచ్చిన ప్రతిపాదనలను కేంద్రం పూర్తి చేసిందని పేర్కొన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టును కేంద్రం ప్రభుత్వం రద్దు చేసిందని, అయితే గతంలో కాంగ్రెస్ ప్రతిపాదనలు ఎంత మేర పూర్తిచేశామో చర్చకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. నీట్ అవకతవకలపై విపక్షాలవి దుష్ప్రచారాలని, కావాలనే ఈ విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నాయని రఘునందన్రావు ధ్వజమెత్తారు. పేపర్ లీక్ అంశం వాస్తవ దూరమైన విషయమని, ప్రతిపక్షాలు కేంద్రంపై బురదజల్లడమే పనిగా పెట్టుకుని అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ అంశం కోర్టులో ఉన్నందున ఎక్కువగా మాట్లాడలేనంటూ వ్యాఖ్యానించారు. పెండిరగ్లో ఉన్న మల్లన్నసాగర్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని, గతంలో మెదక్ కలెక్టర్ దృష్టికి సమస్యలు తెచ్చినా పరిష్కరించలేదని ఆరోపించారు. బీజేపీ నేతల పోరాటంతో రైతులకు రూ.13 లక్షల నుంచి రూ.16 లక్షల వరకు పరిహారం వచ్చేలా చేసినట్లు తెలిపారు. కలెక్టర్గా పనిచేసి ఆ తరవాత ప్రజాప్రతినిధిగా మారిన వెంకట్రాంరెడ్డి ఒక గెస్ట్ హౌస్ ఏర్పాటు చేసుకుని ధరణి స్లాట్స్ బ్లాక్ చేసి అనేక ఎకరాల భూమిని తన అధీనంలోకి తీసుకున్నారని ఆరోపించారు. ములుగు మండలం క్షీరసాగర్ లో 80 ఎకరాల భూమిని ఈవిధంగానే చేశారని, ఇక్కడి నుంచే భూసేకరణ ప్రారంభిస్తామని పేర్కొన్నారు.గతంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను బీజేపీ అమలు చేస్తూ వస్తున్నట్లు తెలిపారు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కలా, అధికారం కోల్పోయి తరువాత మాట్లాడటం పరిపాటిగా మారిపోయిందని ఎంపీ రఘునందన్ తెలిపారు. కొల్ మైనింగ్ సంబంధిచి పార్లమెంట్ లో చేసిన చట్టానికి బీఆర్ఎస్ మద్దతు తెలిపిందని పేర్కొన్నారు. బొగ్గు గనుల వేలానికి సంబంధించి కేంద్రం వాటా 49 శాతం అని, తెలంగాణ ప్రభుత్వ వాటాయే ఎక్కువని పేర్కొన్నారు. బొగ్గు గనుల వేలంపై కాంగ్రెస్ నేతలతో భహిరంగ చర్చకు సిద్ధమని రఘునందన్ రావు వెల్లడిరచారు.

# రేవంత్ X కేటీఆర్ వార్

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**
సింగరేణి బొగ్గు గనుల వేలంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుల మధ్య ట్వీట్ వార్ పీక్స్కి చేరింది. రేవంత్ రెడ్డి గారూ అంటూ కేటీఆర్ ట్వీట్ ద్వారా ప్రశ్నిస్తే, కేటీఆర్ గారూ అంటూ రిప్లై ఇచ్చారు సీఎం రేవంత్. సింగరేణిలో బొగ్గు గనుల వేలంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలే కాదు.. ట్వీట్ ఫైట్లూ కంటిన్యూ అవుతున్నాయి. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా సీఎం రేవంత్రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పీసీసీ అధ్యక్షుడిగా 2021లో బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలని, 4 బ్లాక్లను సింగరేణికి బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలంటూ నాటి రేవంత్ రెడ్డి చేసిన ట్వీట్ను రీట్వీట్ చేశారు కేటీఆర్. అప్పుడు వేలాన్ని వ్యతిరేకించి, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక వేలం పాట కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను పంపించడం ఏంటని ప్రశ్నించారు. మీలో మార్పుకు గల కారణాలు చెప్పాలని ఎక్స్ వేదికగా నిలదీశారు.కేటీ రామారావు ట్వీట్ను రేవంత్ రెడ్డి రీట్వీట్ చేస్తూ పాయింట్ టూ పాయింట్ రిప్లై ఇచ్చారు. తెలంగాణ సంస్థల ప్రైవేటీకరణను, తెలంగాణ ప్రజల వాటాల విక్రయానికి కేంద్రం పూనుకున్నా, కేసీఆర్ ప్రభుత్వం ప్రయత్నించినా, కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు అడుగడుగునా వ్యతిరేకించారని వెల్లడిరచారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే కేంద్రం సింగరేణి గనులను తొలిసారి వేలం వేసిందని, రెండు ప్రైవేటు కంపెనీలకు అప్పగించిందని అన్నారు. అప్పుడే అరబిందో, అవంతిక కంపెనీలకు కట్టబెట్టిందని చెప్పారు. అప్పుడు బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడలేదు..? అని కేటీఆర్ను ప్రశ్నించారు.సింగరేణి గనులను ప్రైవేటీకరించడం, వేలం వేయడాన్ని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అప్పుడే వ్యతిరేకించారని తెలిపారు. అవంతిక, అరబిందో కంపెనీలకు అప్పగించిన బొగ్గు బ్లాకులను రద్దు చేసి తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారని వెల్లడిరచారు. ఈ మేరకు భట్టి విక్రమార్క రాసిన లేఖను జత చేశారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలు, ఆస్తులు, హక్కులను కాపాడేది కాంగ్రెస్ పార్టీ ఒకటేనన్నారు. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్తోనే సురక్షితం. మన బొగ్గు.. మన హక్కును కాపాడి తీరుతాం అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్కు రిప్లై ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.783/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR501 505, RANGAREDDY DIST/ HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.783/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215